క్లుప్తంగా

వైభవంగా ముగిసిన పల్లాలమ్మవారి ఉత్సవాలు



పల్లాలమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వాసుబాబు

నిడమర్రు: ఈనెల 17న నుంచి ప్రారంభించిన చానమిల్లి గ్రామదేవత పల్లాలమ్మవారి వార్షిక మహోత్సవాలు మంగళవారంతో వైభవంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధనను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రారంభించారు. ముందుగా ఆయన ఆలయంలోని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ కుంభం, ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. అన్న సమారాధనలో 10 వేల మందికి పైగా భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వెజ్జు వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, మాజీ కన్వీనర్ బేతు రాజశేఖర్, సర్పంచ్ నంద్యాల ప్రసాద్, ఉప సర్పంచ్ వెజ్జు నరేష్, ఎంపీటీసీ కొత్తల సింహాచలం, దొడుకుర్తి నరసింహరావు, కడియం సత్యనారాయణ, కురిపూడి ధనరాజు, పప్పల దుర్గారావు, కూర్మాల నాగులు, బిరదా నాని, కొండపల్లి రామకృష్ణ, ఇద్దుం శేషు తదితరులున్నారు.

ఉగాది శుభాకాంక్షలు



ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్



ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: షడ్రుచులతో కూడిన ఉగాది ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. తెలుగు నూతన సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని మంగళవారం ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సుఖసంతోషాలతో అద్భుత విజయాలు అందించాలని, విజయాలు సాధించాలని ఎంపీ శ్రీధర్, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఆకాంక్షించారు.

నేడు పంచాంగ శ్రవణం

నిడమర్రు: బువ్వనపల్లి సంకు సత్తియ్య, సీతా మహాలక్ష్మి దంపతుల కల్యాణ వేదిక వద్ద బుధవారం నిర్వహించనున్న ఉగాది పంచాంగ శ్రవణంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొంటారని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. దర్భముళ్ల చినవీర్న శాస్త్రి ఆధ్వర్యంలో శోభకృత్ నామ పంచాంగం శ్రవణం నిర్వహించనున్నట్టు తెలిపారు.

చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే సీఎం జగన్ లక్ష్యం



గణపవరం బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి రాగిజావ తాగుతున్న ఎమ్మెల్యే వాసుబాబు



కైకరం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు రాగి జావ అందిస్తున్న జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి



దెందులూరు ఉన్నత పాఠశాలలో రాగిజావను అందజేస్తున్న ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత



విద్యార్థులకు రాగిజావ అందిస్తున్న పెదపాడు జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, అధికారులు



భీమడోలు ఉన్నత పాఠశాలలో రాగి జావ చిన్నారులకు అందిస్తున్న జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఇతర ప్రజాప్రతినిధులు

గణపవరం: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు బలవర్ధకమైన పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం గణపవరం బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభకు ఎంఈఓ పుచ్చల శేషు అధ్యక్షత వహించారు. వాసుబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణిస్తారన్న భావనతోనే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మధ్యాహ్న భోజన పథకంలో సమూల మార్పులు చేసి విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నారని చెప్పారు. విద్యార్థులతో కలిసి రాగిజావ తాగారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, సర్పంచ్ మూర అలంకారం, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ దండు రాము, పార్టీ నాయకులు కాకర్ల శ్రీను, రొంగల శ్రీను, తోటశ్రీను, మహ్మద్‌జానీ, షాజహాన్, జంపన శ్రీను,తెనాలి సునీల్, ఎంపీటీసీ సభ్యుడు దండు రవి, ఎంపీడీవో జ్యోతిర్మయి, బాలుర, బాలికల హైస్కూల్స్ హెచ్ ఎంలు కె.రాంబాబు, అంబటి అనూరాధ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు పౌష్టికాహారం

భీమడోలు: చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా సీఎం జగన్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని భీమడోలు ఎంపీపీ కనుమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకంలో మరో పౌష్టికాహారంగా అందించే రాగి జావ పంపిణీ కార్యక్రమం మంగళవారం ఆట్టహాసంగా ప్రారంభించారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు రాగి జావను విద్యార్థులకు అందించారు. మండలంలోని 45 ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యాసంస్థల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లోని 3,977 మంది చిన్నారులు రాగిజావ తాగి సంబర పడ్డారు. ఆగడాలలంకలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ కనమాల రామయ్య పంపిణీ చేసారు. ఎంఎంపురం ఉన్నత పాఠశాలలో ఎంపీటీసీ గంటా శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, పోలసానిపల్లిలో సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా, ఎంపీటీసీ అంబటి దేవి నాగేంద్రప్రసాద్, గుండుగొలనులో సచివాలయాల కన్వీనర్ గొటికల మురళీ, జిల్లా వక్ఫ్‌బోర్డ్ సభ్యుడు జహీర్,అన్నేవారి గూడెం, గుండుగొలను పాఠశాలల్లో రాగి జావ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ ముళ్లగిరి జాన్సన్, సర్పంచ్ నీలం శ్రీనివాసరావు, చైతన్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పాము మాన్‌సింగ్, మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, హెచ్ఎం టి.పుష్పావతి, సునీత, మధుసూధనరావు, ఎంపీటీసీ ముళ్లగిరి జాన్సన్, ఎం.శరీన్, పాశం పాండురంగారావు, షేక్ మస్తాన్, బాలభాస్కర్, కె.తులసి, రామ్మోహనరావు, ఎంపీటీసీ పాల్నాటి శ్రీను, వార్డు సభ్యులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

నిడమర్రు: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని జెడ్పీటీసీ కోడే కాశి అన్నారు. మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధుల సమక్షంలో అల్పాహారంగా అందించే రాగి జావ పంపిణీ కార్యక్రమం ఆయా స్కూల్స్ హెచ్ఎంలు ప్రారంభించారు. రాగి బెల్లం మిశ్రమంతో తయారు చేసిన రాగిజావను తాగేందుకు విద్యార్థులు ఉత్సాహం చూపించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెదనింద్రకొలనులో జెడ్పీటీసీ కోడేకాశి, సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, ఎంపీటీసీ చినిమిల్లి నరసింహమూర్తి, బువ్వనపల్లి యూపీ స్కూల్లో సర్పంచ్ కిలారి సత్యవతి రవిబాబు, ఉపసర్పంచ్ వెల్లంకి నరేష్ తదితరులున్నారు.

రాగిజావ విద్యార్థులకు వరం

దెందులూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు బలవర్ధకమైన పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ట్రస్టు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, దెందులూరు జడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత అన్నారు. మంగళవారం దెందులూరు ఉన్నత పాఠశాలలో పసుమర్తి వెంకట రామ శర్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన జగనన్న గోరు ముద్దలో రాగిజావను విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుద్ధావ్యాస్, వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు పోకల రాంబాబు, ఎంపీటీసీలు తాళ్లూరి నాగరాజు, పులిపాటి ఆనంద్, తోట విజయకుమారి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ జీ.సునీల్, గ్రంథపాలకు ఎం. వెంకటేశ్వరరావు ఉన్నారు.

పెదపాడులో: విద్యార్థుల్లో లోప పోషణ లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రాగిజావను అందిస్తున్నట్లు పెదపాడు జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీప్రసాదరావు తెలిపారు. పెదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రాగిజావ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మశ్రీ ప్రసాదరావు మాట్లాడుతూ రాగిజావ ద్వారా విద్యార్థుల్లో ఐరన్ లోపం లేకుండా ఉండేందుకు విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం విద్యారంగంలో పెనుమార్పులు తీసుకువస్తూ విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెదపాడు తహసీల్దార్ విజయకుమార్ రాజు, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, ప్రధానోపాధ్యాయురాలు ఎం రోజ్లిన్‌లు మాట్లాడుతూ బాలబాలికలకు రక్తహీనత లేకుండా ఉండేందుకు ఇది ఉపయోగపడుతుందని తప్పకుండా విద్యార్థులు తీసుకోవాలని సూచించారు. మండల ఉపాధ్యక్షురాలు రెడ్డి స్వర్ణకుమారి, స్థానికులు కొత్తూరు విమలారావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల్లో రాగి జావ పంపిణీ

ఉంగుటూరు: మండలం పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం రాగి జావ పంపిణీ ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. కైకరం హైస్కూల్లో జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి రాగి జావ విద్యార్థులకు అందజేశారు. నాయకులు పుప్పాల గోపి, కొరిపల్లి శ్రీను, నక్కా శ్రీను, హెచ్ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఉంగుటూరు హైస్కూల్లో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి రాగి జావ విద్యార్థులకు అందజేశారు. సర్పంచి బండారు సింధు, ఉప సర్పంచి పాతూరి జగదీష్, నాయకులు గంట సుబ్బారావు,కాలి మంగన్న, హైస్కూల్ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

పెదవేగి :విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ధ్యేయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాఠశాలల్లో రాగిజావ కార్యక్రమం ప్రవేశపెట్టారని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. మంగళవారం పెదవేగి గ్రామంలోని మెయిన్ ఎంపీపీ పాఠశాల, దళితవాడలోని ఎంపీపీ పాఠశాల్లో విద్యార్థులకు రాగిజావ అందించే కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దంత పరిరక్షణపై అవగాహన



భీమడోలు-4లో చిన్నారులకు దంత పరీక్షలు చేస్తున్న వైద్యురాలు అరవింద

భీమడోలు: దంత పరిరక్షణ పట్ల విద్యార్థి దశ నుంచి అవగాహన కలిగి ఉండాలని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ అన్నారు. భీమడోలు-4 ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఎంపీటీసీ ముళ్లగిరి జాన్సన్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. వారంతా ప్లకార్డులను చేతపట్టుకుని చిన్నారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ మాట్లాడుతూ దంతాలను పరిరక్షించుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారన్నారు. వైద్య సిబ్బంది తెలియజేసే జాగ్రత్తలు, మెలకువలను విధిగా పాటించాలన్నారు. భీమడోలు సామాజిక ఆరోగ్యకేంద్రం దంత వైద్యురాలు అరవింద ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది 81 మంది చిన్నారుల దంతాలకు వైద్య పరీక్షలు చేసారు. ఉచితంగా మందులను అందించారు. చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు పా ము మాన్‌సింగ్, హెచ్ఎం ఎం.శరీన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, వార్డు సభ్యులు పద్మ, పార్వతి, పేరెంట్స్ కమిటి చైర్మన్ ఝాన్సీ, టీచర్ కె.పరమానందం, ఎఎన్ఎం జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ

గణపవరం: విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి అన్నారు. మంగళవారం గణపవరం డిగ్రీ కాలేజి ఎన్ఎస్ఎస్ విభాగం, కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో సంత మార్కెట్‌లోని పేదలకు కిలో బియ్యం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదివే విద్యార్థులు, అధ్యాపకులు నెలకు ఒకసారి గుప్పెడు బియ్యం చొప్పున సేకరించి ఆ బియ్యాన్ని కిలో ప్యాకెట్లుగా తయారుచేసి పేదలకు పంపిణీ చేస్తామన్నారు. కొన్నేళ్లుగా ప్రతినెలా ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నామని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ మధురాజు, న్యాక్ కోఆర్డినేటర్ అక్కిరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

దెందులూరు: పదో తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని పోతునూరు గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్ అన్నారు. ఈ సందర్భంగా పోతునూరు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని అధిగమించాలనే ప్రణాళికతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యకమంలో ఫిజికల్ డైరెక్టర్ ఎం.కృష్ణారావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ప్రత్యేక పూజలు

పెదపాడు: మండలంలోని అప్పనవీడులో వేంచేసియున్న అభయాంజనేయస్వామి దేవాలయంలో పూర్వాభాద్ర నక్షత్రం పురష్కరించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా పూజల్లో పాల్గొన్న భక్తులకు బాలాజీ హోం అండ్ డెవలపర్స్ పండ్రంగి వెంకట సుబ్బారావు లక్ష్మీసుకన్య దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు.

వృక్షాలతో పర్యావరణ పరిరక్షణ

ఉంగుటూరు: పర్యావరణాన్ని పరిరక్షించే అడవులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నారాయణపురం అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వేశ్వరరావు అన్నారు. మంగళవారం కళాశాలలో వృక్షశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో అటవీ దినోత్సవం నిర్వహించారు. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ మన ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంలో ప్రకృతి ప్రసాదిస్తున్న వనరులను సద్వినియోగం చేసుకోవడమే కాక వాటిని పరిరక్షించుకోవల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్య వక్త సీఆర్ఆర్ అటానమస్ కళాశాల వృక్షశాస్త్ర విభాగం అధ్యక్షురాలు కుమారి జంగం మేరీ జోత్స్న మాట్లాడుతూ వృక్షాలే ప్రగతికి మెట్లని వృక్ష సంపద నుంచి వచ్చే విలువైన వస్తువులను మనం భావితరాలకు అందించేందుకు ప్రతి విద్యార్థి భాగస్వాములు అవ్వాలన్నారు. అధ్యాపకులు షేక్ అయేషా, రెడ్డయ్య, కొండారవి పాల్గొన్నారు.

నేటి నుంచి చల్లాలమ్మ ఉత్సవాలు ప్రారంభం





ఉంగుటూరు ఆలయంలో కొలువైన చల్లాలమ్మ, ఆలయం వద్ద విద్యుద్దీపాల అలంకరణ

ఉంగుటూరు: ఉంగుటూరు గ్రామదేవత చల్లాలమ్మ ఉత్సవాలు నేటి నుంచి అయిదురోజులు పాటు నిర్వహిస్తారు. ఈమేరకు ఉత్సవాలు నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీరెడ్డి శ్రీనివాసరావు నేతృత్వంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు సహకారంతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. మంగళవారం అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. బుధవారం ఉగాది సందర్భంగా ఉదయం అమ్మవారిని ఆలయ నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా తొలుత పూరిగుడిసె వద్దకు తీసుకువెళతారు.

అక్కడ తాడేపల్లిగూడెం సర్వేయర్ రౌతు రామకృష్ణ దంపతులు పూజలు నిర్వహిస్తారు. అక్కడి నుంచి పుట్టినిల్లు తల్లాప్రగడ భీమవేశ్వరరావు ఇంటికి తీసుకువెళ్లి పూజలు అనంతరం అమ్మవారిని ఆలయంలోకి తీసుకెళతారు. గురువారం నుంచి గ్రామంలో అమ్మవారిని నాలుగు రోజులు ఊరేగిస్తారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

భీమడోలు: జగనన్న కాలనీల్లో ఏప్రిల్ 14న గృహ ప్రవేశాలు ఎక్కువగా జరిగేలా నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా హౌసింగ్ పీడీ పి.వేణుగోపాల్ అన్నారు. గుండుగొలనులోని నవరత్నాలు, అందరికీ ఇళ్లు పథకంలో నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ కాలనీల్లోని ఇళ్ల నిర్మాణాల పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పురోగతిపై ఏఈ సీహెచ్ సతీష్ నుంచి వివరాలు అడిగారు. ఉగాది రోజున గృహ ప్రవేశాలు జరగాల్సి ఉండగా అంబేద్కర్ జయంతి రోజున ఏప్రిల్ 14కు వాయిదా పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ సహాయకులు రమణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

9 మంది అరెస్ట్

భీమడోలు: సూరప్పగూడెం పంచాయతీ పరిధిలోని పాతూరు రైల్వే గేటు సమీపంలోని పొలాల్లో పేకాట ఆడుతున్న 9 మందిని మంగళవారం భీమడోలు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సమాచారం తెలుసుకున్న భీమడోలు ఎస్సై చావా సురేష్‌కుమార్ తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేసారు. వారి నుంచి రూ.4,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి ఎస్సై చావా సురేష్‌కుమార్ పేర్కొన్నారు.

అసభ్య ప్రవర్తనపై కేసు నమోదు

ఉంగుటూరు: నీలాద్రిపురంలో వివాహితపై చదలవాడ రాజా ప్రవర్తించడంతో చేబ్రోలు పోలీసులు అతనిపై కేసు నమోదు చేశారు. ఒంటరిగా ఉన్న సమయంలో ఇంటిలోకి వచ్చి లైంగికంగా వేధించాడని ఎదురుతిరగడంతో తనను గెంటివేయడంతో తలకు గాయమైందని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు ఎస్సై స్వామి చెప్పారు.

బిషప్‌కు సత్కారం

దెందులూరు: దెందులూరు ఆర్‌సీఎం చర్చి, శివారు ప్రాంతాల్లో ఆధ్యాత్మిక, విద్య, వైద్య, స్వయం ఉపాధి రంగాల్లో విశిష్ట కృషి చేస్తున్న ఏలూరు ఆర్‌సీఎం పీఠాధిపతి పొలిమేర జయరావు ఆదర్శనీయులని ఫాదర్ అమ్మన్‌రాజా, సిస్టర్ టీనా మరియా, దెందులూరు ఆర్‌సీఎం సంఘస్తులు అన్నారు. తొలుత శాలువా, జ్ఞాపిక, పూలదండలతో సత్కరించారు.

పేదలకు వస్త్రాల పంపిణీ



గణపవరంలో మానవత ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: మానవత స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ఇతర సేవా సంస్థలకు మార్గదర్శిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం గణపవరం మండల మానవత ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకుని పేదలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వాసుబాబు మాట్లాడుతూ మానవత సంస్థ ద్వారా చేస్తున్న కార్యక్రమాలకు దాతలు తమవంతు సహకారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పేదలకు చీరలు, దుప్పట్లు, పంచెలు, తువ్వాళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, గణపవరం సర్పంచ్ మూర అలంకారం, మానవత మండల అధ్యక్షుడు వంకాయల రామారావు, కార్యదర్శి బి.పుల్లయ్య, మానవత జిల్లా మాజీ అధ్యక్షుడు ఎస్.జానకిరామరాజు, రీజియన్ చైర్మన్‌లు వెల్లంకి నరేష్, కాకర్ల వినాయక, పెరుమాళ్ల ఆంజనేయులు, ఆర్‌వీఎస్‌రాజు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు

పెదవేగి : ప్రభుత్వం దివ్యాంగులకు ఎన్నో ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తుందని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. పెదవేగి భవిత కేంద్రంలో మంగళవారం వరల్డ్ డౌన్ సిండ్రోమ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ తాతా రమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున దివ్యాంగులు కల్పించే సౌకర్యాల గురించి వివరించారు. జన్యు లోపాల వలన ఈ విధంగా పిల్లలు పుట్టినప్పుడు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాల్లో చేరినట్లయితే అనేక విధాలుగా విద్యార్థులకు అవకాశాలు కల్పించబడతాయని తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగులకు పుస్తకాలు, పలకలు, స్వీట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెయిన్ పాఠశాల ఉపాధ్యాయులు టి మాధవి, లక్ష్మీశ్రీ, ఐఈఆర్‌టీ విజయలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.